"ఆకలితో ఉన్న సింహం కంటే అత్యాశతో ఉన్న మనిషి చాలా ప్రమాదకరం."

- గౌతమ బుద్ధుడు

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 289 | బుధవారం 06 మే 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## టీవీకేతో కాంగ్రెస్ చర్చలు

### - ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ వేణుగోపాల్

చెన్నై - సూర్య వాస్తవం

తమిళనాడులో టీవీకే పార్టీ ఘన విజయం సాధించింది. 108 స్థానాల్లో గెలిచినప్పటికీ మెజార్టీ మార్కు 10 సీట్లు తక్కువగా ఉన్నాయి. దీంతో ఏదో ఒకపార్టీతో టీవీకే జతకట్టాల్సి ఉండగా టీవీకేతో పొత్తు కు కాంగ్రెస్ సిద్ధమైంది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. కాంగ్రెస్ తో టీవీకే చర్చలు జరుపుతుందని ఆయన మంగళవారం మీడియాకు లీకేజీలిచ్చారు.కాగా, కేసీ వేణుగోపాల్ అలప్పుజాలో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ ఎన్నిక ల్లో డీఎంకేతో కలిసి మేం పోటీ చేశాం.

- మిగతా 2లో..

### రేపు తమిళనాడు ముఖ్యమంత్రిగా

## విజయ్ ప్రమాణస్వీకారం!

- విజయ్‌తో పాటు తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం
- టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం
- డీఎంకే నేతృత్వంలోని కూటమిలో గల మిగిలిన పార్టీలతో టీవీకే చర్చించే అవకాశం

చెన్నై- సూర్య వాస్తవం

234 మంది సభ్యులున్న తమిళనాడు అసెంబ్లీలో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ 108 సీట్లతో ద్రవిడ పార్టీలను మట్టికరిపించింది. టీవీకే శాసనసభా పక్షం మంగళవారం సమావేశమై విజయ్‌ను తమ నాయకుడిగా ఎన్నుకుంది. విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా రేపు (మే 7వ తేదీన) ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. ఆయనతో పాటు తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది. ఈ మేరకు విజయ్ రేపు గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించనున్నారు. టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మరో 10 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఈ నేపథ్యంలో ఈరోజు జరిగిన శాసనసభా పక్ష సమావేశంలో ఎవరితో పొత్తు పెట్టుకోవాలనే అంశంపై కూడా చర్చించారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి టీవీకే నాయకులు

- మిగతా 2లో..



## కేరళలో కాంగ్రెస్ మంచి పనితీరు కనబరిచింది

### - కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

### - పశ్చిమ బెంగాల్, తమిళనాడులపై ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావం చూపింది - కేరళలో ఊహించిన దానికంటే మెరుగైన పనితీరు కనబరిచినప్పటికీ, అస్సాంలో పార్టీ ప్రజా తీర్పును అంగీకరించింది



బెంగళూరు- సూర్య వాస్తవం

పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అంచనాలను అందుకుంది లేదా అధిగమించింది. కొన్ని ప్రాంతాల్లోని ఫలితాలు ఓటర్ల మారుతున్న భావాలను ప్రతిబింబిస్తున్నాయి అని ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సోమవారం అన్నారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, కేరళలో ఊహించిన

- మిగతా 2లో..

## నేడు ఢిల్లీకి రేవంత్ రెడ్డి

- మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు అనుమతులపై దృష్టి సారించనున్న సీఎం
- కాంగ్రెస్ పెద్దలను కలవనున్న రేవంత్
- కేరళలో యూడీఎఫ్ విజయం నేపథ్యంలో రేవంత్ పర్యటనకు మరింత ప్రాధాన్యత

అమరావతి - సూర్య వాస్తవం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఉదయం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు అవసరమైన కేంద్ర అనుమతులపై ఆయన దృష్టి సారించనున్నట్టు సమాచారం. ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయి, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు అందాల్సిన నిధులపై విజ్ఞప్తులు చేయనున్నారు. పాలనాపరమైన అంశాలతో పాటు, ఏఐసీసీ అగ్రనేతలతో కూడా ముఖ్యమంత్రి సమావేశం కాబోతున్నారు.

- మిగతా 2లో..



## నేను రాజీనామా చేయను

### - కుట్ర వల్లే ఓడిపోయాం

### - టీఎంసీ అధినేత మమతా బెనర్జీ



కోల్ కతా- సూర్య వాస్తవం

పశ్చిమబెంగాల్లో తాము బీజేపీతో పోరాడలేదని ఆ పార్టీ కోసం పని చేసిన ఎన్నికల సంఘంతో పోరాడామని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ

- మిగతా 2లో..

## సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 37కు పెంపు



2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## విశాఖ రైల్వేజోన్‌కు గెజిట్

### - ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందన్న సీఎం చంద్రబాబు

### - 2026 జూన్ 1 నుంచి కార్యకలాపాలు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం



విశాఖపట్నం కేంద్రంగా కొత్త రైల్వేజోన్ గెజిట్‌ను కేంద్ర రైల్వే బోర్డు అధికారికంగా విడుదల చేసింది. 2026 జూన్ ఒకటి నుంచి దక్షిణ కోస్తా రైల్వేజోన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని గెజిట్లో పేర్కొంది. విశాఖ కేంద్రంగా సౌత్‌కోస్ట్ రైల్వేజోన్ గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లను విశాఖ జోన్ పరిధిలోకి తీసుకొచ్చింది. ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలో రాయగడ కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటైంది. వాల్తేరు డివిజన్‌ను విభజించి విశాఖపట్నం, రాయగడ డివిజన్లుగా మార్పు చేసింది. దక్షిణ మధ్య రైల్వే, తూర్పు కోస్తా రైల్వే నుంచి కొన్ని ప్రాంతాలను కలిపి దక్షిణ కోస్తా రైల్వే ఏర్పాటు చేస్తున్నట్లు గెజిట్లో కేంద్రం పేర్కొంది. దక్షిణ కోస్తా, ఈస్ట్‌కోస్ట్, దక్షిణ మధ్య రైల్వేల పరిధిలో కీలక మార్పులు చేసింది. పాత వాల్తేరు డివిజన్‌లోని విశాఖ నగరం సహా పరిసర ప్రాంతాలు ఇకపై విశాఖపట్నం డివిజన్‌గా మార్చింది. రాయగడ నుంచి కొన్ని సెక్షన్లను విశాఖ డివిజన్లో కలుపుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఇకపై సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉంటాయని తెలిపింది. ఖుర్దా రోడ్ డివిజన్‌లో

- మిగతా 2లో..



## డేటా సెంటర్లను మేమే నడిపిస్తాం

- ఏపీని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి లోకేష్
- శ్రీసిటీలో క్యారియర్ సంస్థ చిల్లర్ తయారీ ప్లాంట్‌కు నేడు శంకుస్థాపన
- డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడమే కాక, వాటిని నడిపించే శక్తిగా ఏపీ మారుతుందని స్పష్టం
- గూగుల్, రిలయన్స్ వంటి సంస్థల భారీ పెట్టుబడులతో ఏపీ దూసుకెళ్తోందని వెల్లడి
- దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న లోకేష్

2లో

## రేపు తమిళనాడు ముఖ్యమంత్రిగా

# విజయ్ ప్రమాణస్వీకారం!

(మొదటి పేజీ తరువాయి)

వివిధ పార్టీలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌తో పాటు ఇతర చిన్న పార్టీలతో టీవీకే చేతులుకలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సంఖ్యాబలాన్ని సమకూర్చుకోవడానికి కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఐయూఎంఎల్, వీసీకే వంటి చిన్నపార్టీలతో చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఈ పార్టీలకు త్వరలో ఆహ్వానాలు పంపించవచ్చని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇక్కడ ఆసక్తికర అంశం ఏమంటే, కాంగ్రెస్, వీసీకే, సీపీఐ, సీపీఐ(ఎం), ఐయూఎంఎల్ పార్టీలు ప్రస్తుతం డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (ఎస్పీఏ)లో భాగస్వాములుగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఐదు, ఐయూఎంఎల్, సీపీఐ, సీపీఐ(ఎం), వీసీకే రెండు సీట్ల చొప్పున గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సహా ఈ పార్టీలు టీవీకేతో జతకడితే విజయ్ సునాయాసంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చు. అయితే, వీసీకే, వామపక్షాలు తమ నుంచి విడిపోయి టీవీకే పార్టీతో కలవవని డీఎంకే ధీమా వ్యక్తం చేస్తోంది.

# టీవీకేతో కాంగ్రెస్ చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

కానీ టీవీకేతో కాంగ్రెస్ చర్చలు ఇప్పుడు తమిళనాడులో కొత్త పరిస్తితి తలెత్తింది. ఈ సమయం లో కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల అనంతరం తలెత్తిన పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా నిర్ణయం తీసుకుంటుంది' అని ఆయన అన్నారు.

# కేరళలో కాంగ్రెస్

# మంచి పనితీరు కనబరిచింది

(మొదటి పేజీ తరువాయి)

దానికంటే మెరుగైన పనితీరు కనబరిచినప్పటికీ, అస్సాంలో పార్టీ ప్రజా తీర్పును అంగీకరించిందని ఆయన అన్నారు. "అస్సాంలో మాకు ఆశించిన ఫలితం వచ్చింది, ప్రజల తీర్పును మేము అంగీకరిస్తున్నాము. కేరళలో మేము ఊహించిన దానికంటే ఎక్కువ సీట్లు గెలుచుకున్నాము. మేము సుమారు 76 నుంచి 80 సీట్లు వస్తాయని అంచనా వేశాము. కానీ, మేము దాదాపు 95 సీట్ల వరకు గెలుచుకున్నాము," అని సిద్దరామయ్య అన్నారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడులలో ప్రభుత్వ వ్యతిరేకత వీచి ఉండవచ్చని, అది ఫలితాలను ప్రభావితం చేసి ఉండవచ్చని ఆయన అన్నారు. తమిళనాడులో కొత్తగా ఎన్నికైన అభ్యర్థికి అభినందనలు తెలుపుతూ, ఆ రాష్ట్రంలో ఒక విభిన్నమైన ఎన్నికల గతిశీలత ఆవిర్భవించిందని ఆయన పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య

# 37కు పెంపు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 37కు పెంచుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. సుప్రీకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు-2026ను పార్లమెంట్‌లో పెట్టే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ బిల్లుతో ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కాకుండా ప్రస్తుతం న్యాయమూర్తుల సంఖ్య 34-37 (కొత్తగా నలుగురు జడ్జీలు) పెంచడానికి వీలుకలుగుతుంది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో సుప్రీంకోర్టు మరింత సమర్థవంతమైన, వేగవంతమైన న్యాయం అందించడానికి దోహదపడుతుందని కేంద్రం పేర్కొంది. ఈ సుప్రీంకోర్టు జడ్జీల నలుగురు జడ్జీలు, సహాయక సిబ్బంది జీతాలు, ఇతర సౌకర్యాలకు అయ్యే ఖర్చును భారత సంఘటత నిధి నుంచి కేటాయించనున్నారు. కాగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 1960 చట్ట ప్రకారం గరిష్ట సంఖ్య 10గా నిర్ణయించారు. అనంతరం 1960 చట్ట సవరణతో ఈ సంఖ్యను 13కి, 1977 సవరణతో 17కి పెంచారు. అయితే సీజేఐ మినహాయించి.. సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను కేంద్ర క్యాబినెట్ 1979 చివర్లో 15 మందికి పరిమితం చేసింది.

## నేను రాజీనామా

# చేయను

(మొదటి పేజీ తరువాయి)

చూడలేదన్నారు. తాను సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ ఓటమి ప్రజాతీర్పు వల్ల కాదని.. కుట్ర కారణంగానేనని అన్నారు. ఫలితాల అనంతరం.. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్ తదితర నేతలు తనకు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారన్నారు. ఇకపై 'ఇండియా' కూటమి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. "ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ.. ఈవీఎంలను తారుమారు చేస్తూ.. సీఈసీ ఓ విలన్ లా మారింది. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా ఈవీఎంలలో 80 నుంచి 90 శాతం చార్జ్ ఉంటుందా? అదెలా సాధ్యం? ఎన్నికలకు రెండ్రోజుల ముందు.. మా పార్టీ శ్రేణులను అరెస్టు చేయడం మొదలుపెట్టారు. అన్నిచోట్లా సోదాలు నిర్వహించారు. ఐపీఎస్, ఐఏఎస్ అధికారు లందరినీ మార్చేశారు. ఎన్నికల సంఘంతో కలిసి బీజేపీ గేమ్ ఆడింది. మేం అన్ని యంత్రాం గాలకు వ్యతిరేకంగా పోరాడాం. సర్ పేరిట 90 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించారు. మేం కోర్టుకు వెళ్తే... 32 లక్షల పేర్లను చేర్చారు" అని అన్నారు.

# నేడు ఢిల్లీకి రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సాధించిన అఖండ విజయం ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. కేరళ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించి, కూటమి విజయంలో తనవంతు కృషి చేశారు. ప్రస్తుతం కేరళ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతుండగా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు రేసులో బలంగా వినిపిస్తోంది. రేవంత్ రెడ్డికి,వేణుగోపాల్‌తో ఉన్న సన్నిహిత సంబంధాల నేపథ్యంలో, ఈ ఢిల్లీ పర్యటనలో కేరళ రాజకీయ సమీకరణాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది.

# బీజేపీకి అందని ద్రాక్షగానే దక్షిణాది!

- బెంగాల్‌లో విజయానికి దోహదపడిన సర్, మత విద్వేష ప్రచారం
- అసోంలో బెంగాలీ ముస్లింలే లక్ష్యంగా దుందుడుకు ప్రసంగాలు



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

శాసనసభ ఎన్నికలలో విజయాలు సాధించిన అనంతరం బీజేపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎన్డీఏ ఇప్పుడు 20కి పైగా రాష్ట్రాలలో అధికారంలో ఉన్నదని చెప్పుకొచ్చారు. అయితే దేశంలోని మిగిలిన ప్రాంతాలలో గణనీయమైన విజయాలు సాధించినప్పటికీ పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలలో వచ్చిన ఫలితాలతో తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో వచ్చిన ఫలితాలను పోల్చినప్పుడు దక్షిణాదిన తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడంలో బీజేపీ విఫలమైందన్న విషయం స్పష్టమవుతోంది. వివాదాస్పద ఓటరు జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్) నీడలో జరిగిన ఎన్నికలలో పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌ను బీజేపీ చిత్తుగా ఓడించింది. కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు ప్రభుత్వాలను ఏర్పాటు చేసినప్పటికీ తనకు ఇప్పటి వరకూ అందని ద్రాక్షగా మిగిలిన ప్రతిపక్ష కంచుకోటను బద్దలు కొట్టింది. ఈ విజయం తూర్పు ప్రాంతంలో బీజేపీ పట్టును మరింత పెంచింది. అలాగే పొరుగున ఉన్న అసోంలో కూడా కాషాయ పార్టీ రికార్డు స్థాయిలో మూడోసారి విజయం సాధించింది.

### కొరకరాని కొయ్యగా దక్షిణాది

ప్రస్తుతం దేశంలోని ఉత్తర, పశ్చిమ, తూర్పు ప్రాంతాలు బీజేపీ ఏలుబడిలోకి వచ్చినప్పటికీ దక్షిణ ప్రాంతాలు మాత్రం దానికి కొరకరాని కొయ్యగానే మారాయి. తమిళనాడు, కేరళ రాష్ట్రాలు అధికార మార్పిడిని కోరుకున్నప్పటికీ దానివలన బీజేపీకి ఒరిగిందేమీ లేదు. ఈ ఎన్నికలలో ఇద్దరు బలమైన ప్రాంతీయ నాయకులు ఓటమి పాలవడం గమనార్హం. మమతా బెనర్జీతో పాటు బీజేపీకి గట్టి ప్రాంతీయ ప్రత్యర్థిగా నిలిచిన స్టాలిన్ కూడా అధికారానికి దూరమయ్యారు. తమిళనాడులో నటుడు, రాజకీయ నేత అయిన విజరు సారథ్యంలోని టీవీకే అత్యధిక స్థానాలు గెలుచుకోగా బీజేపీ మిత్రపక్షమైన అన్నా డీఎంకే మూడో స్థానానికే పరిమితమైంది. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ పది సంవత్సరాల విరామం తర్వాత తిరిగి అధికారంలోకి వచ్చింది. ఈ రాష్ట్రంలో అనేక దశాబ్దాలుగా అధికారం తరచూ చేతులు మారుతున్న విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీ విజయోత్సవ సభలో చేసిన ప్రసంగంలో దక్షిణాదిలో పార్టీ పట్టు సాధించలేకపోవడాన్ని పెద్దగా ప్రస్తావించలేదు.

### ఓ వైపు 'సర్'...మరోవైపు మతతత్వ ప్రచారం

పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో బీజేపీ 45.88 శాతం ఓట్లను సాధించగా తృణమూల్ కాంగ్రెస్ 40.8 శాతం ఓట్లు మాత్రమే పొందింది. 2021 ఎన్నికలలో బీజేపీకి 38.1 శాతం, తృణమూల్‌కు 47.9 శాతం ఓట్లు వచ్చాయి. బెంగాల్‌లో విజయం కోసం బీజేపీ చాలా కాలంగా ఎదురు చూస్తూనే ఉంది. గత పదిహేను సంవత్సరాలుగా తృణమూల్ అక్కడ అధికారంలో ఉండగా వామపక్షాలు, కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టి ప్రధాన ప్రతిపక్షంగా అవతరించడానికి బీజేపీ తీవ్ర కృషే చేసింది. ఈ ఎన్నికలలో బీజేపీ విజయం సాధించడానికి రెండు ప్రధాన అంశాలు దోహదపడ్డాయి. అవి వివాదాస్పద సర్ ప్రక్రియ, తీవ్ర స్థాయిలో వినిపించిన మతతత్వ ప్రచారం. ఈ ఎన్నికలలో బీజేపీ ఉత్తర ప్రాంతంలో తన పట్టును నిలుపుకోవడంతో పాటు ఉత్తర, దక్షిణ 24 పరగణాలు, కొల్‌కతా, దక్షిణ బెంగాల్‌లోని టీఎంసీ కంచుకోటలను కూడా బద్దలు కొట్టింది. తృణమూల్ పాలనలో రాష్ట్రంలో అవినీతి మితిమీరిపోయింది. అభివృద్ధి కుంటుపడింది. నిరుద్యోగం పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో సహజంగానే తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వచ్చింది. దానితో పాటు కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ ప్రక్రియ మొత్తం రాష్ట్ర ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేసింది.

### కేంద్ర బలగాలు, దర్యాప్తు సంస్థల మోహరింపుతో..

ఎన్నికల కమిషన్ విధించిన కఠినమైన నిబంధనల కారణంగా బెంగాల్‌లో ఓటర్ల సంఖ్య సుమారు 90 లక్షల మేర తగ్గింది. ఎన్నికలకు పక్షం రోజులు కూడా సమయం లేని దశలో 27 లక్షల మంది ఓటర్లు తమ భవితవ్యం కోసం 19 ట్రిబ్యునల్స్ వైపు చూడాల్సి వచ్చింది. ఓటు హక్కు రద్దు విషయంలో తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు సుప్రీంకోర్టు సైతం నిరాకరించింది. రాష్ట్రంలో చేపట్టిన సర్ ప్రక్రియ ద్వారా 'చొరబాటుదారుల'ను ఏరివేయడంపై దృష్టి సారించిన బీజేపీ మతపరమైన విద్వేషపూరిత ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఎన్నికల మధ్యలో కేంద్ర సాయుధ పోలీసు బలగాలను, జాతీయ దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐలను రాష్ట్రానికి పంపింది. ఇది ఆ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని సైనికీకరణకు ఓ ఉదాహరణ.

### తమిళనాడు, కేరళంలో పెరగని బలం

ప్రస్తుతం ఉత్తర, పశ్చిమ, తూర్పు ప్రాంతాలన్నింటిలోనూ బీజేపీ ప్రభుత్వాలు విస్తరించి ఉన్నాయి. తన విజయోత్సవ ప్రసంగంలో మోడీ ఈ విషయాన్ని ప్రస్తావించడం మరచిపోలేదు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికలలో పార్టీ కేవలం 240 స్థానాలకు మాత్రమే పరిమితమైందన్న విషయం గురించి మాత్రం మాట్లాడలేదు. కాగా బెంగాల్‌లో కన్పించిన బీజేపీ ప్రచార జోరు తమిళనాడు, కేరళలో కన్పించలేదు. హోం మంత్రి అమిత్ షా ఏకంగా రెండు వారాల పాటు బెంగాల్‌లోనే మకాం వేశారు. దక్షిణాదిన బీజేపీ ఇప్పుడు ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేదు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్ర మిత్రపక్షం టీడీపీ అధికారంలో ఉంది. ఇప్పటికే తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తాజాగా కేరళలోనూ అధికారాన్ని హస్తగతం చేసుకుంది. తమిళనాడులో బీజేపీ ఓట్ల శాతం స్వల్పంగా పెరిగింది. 2021లో నాలుగు స్థానాలు గెలుచుకున్న ఆ పార్టీ ఇప్పుడు కేవలం ఒకే ఒక స్థానంతో సరిపెట్టుకుంది. రాష్ట్ర రాజకీయాలలో వేళ్లూనుకుపోవడానికి అన్నా డీఎంకేతో పొత్తు ఉపకరిస్తుందని ఆశించిన కాషాయ పార్టీకి నిరాశే ఎదురైంది. కేరళలో మూడు స్థానాలు గెలుచుకున్న బీజేపీ ఓట్ల శాతాన్ని మాత్రం పెద్దగా పెంచుకోలేకపోయింది. తిరువనంతపురంలోనే ఆ పార్టీకి రెండు స్థానాలు దక్కాయి. బీజేపీకి చెందిన పలువురు రాష్ట్ర నాయకులు ఈ ఎన్నికలలో పరాజయం పాలవడం ఈ ఎన్నికలలో కన్పించిన మరో విశేషం.

# డేటా సెంటర్లను మేమే డిపిస్తాం

- ఏపీని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి లోకేష్
- శ్రీసిటీలో క్యారియర్ సంస్థ చిల్లర్ తయారీ ప్లాంట్‌కు నేడు శంకుస్థాపన
- డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడమే కాక, వాటిని నడిపించే శక్తిగా ఏపీ మారుతుందని స్పష్టం
- గూగుల్, రిలయన్స్ వంటి సంస్థల భారీ పెట్టుబడులతో ఏపీ దూసుకెళ్తోందని వెల్లడి
- దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న లోకేష్

**అమరావతి - సూర్య వాస్తవం**

నెక్స్ట్ జనరేషన్ మాన్యుఫ్యాక్చరింగ్, డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా, వాటిని నడిపించే కీలక భాగాల తయారీ కేంద్రంగా ఏపీని మార్చడమే తమ లక్ష్యమని ఆయన మంగళవారం స్పష్టం చేశారు. ఇందులో భాగంగా శ్రీసిటీలో క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్న చిల్లర్ తయారీ యూనిట్‌కు బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. "డేటా సెంటర్లకు కేవలం ఆతిథ్యం ఇవ్వడంతోనే ఏపీ సరిపెట్టుకోదు. వాటిని నడిపించే ఇంజిన్‌గా మారాలని మేము నిశ్చయించుకున్నాం. శ్రీసిటీలో క్యారియర్ ప్లాంట్ ఏర్పాటు మా ప్రయాణంలో ఒక చారిత్రాత్మక ఘట్టం" అని లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీసిటీ వంటి ప్రపంచ స్థాయి పారిశ్రామిక ప్రాంతాలు, బలమైన విధానాల మద్దతుతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే డేటా సెంటర్ల ఏర్పాటులో దేశంలోనే కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇటీవల విశాఖపట్నంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌కు శంకుస్థాపన జరిగింది. దీనికి తోడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి రూ.1.6 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. మొత్తంగా సుమారు రూ.6 లక్షల కోట్ల పెట్టుబడుల పైప్‌లైన్‌తో రాష్ట్రం ముందుకు సాగుతోంది. డేటా సెంటర్ల మౌలిక సదుపాయాల నుంచి వాటికి అవసరమైన కూలింగ్ సిస్టమ్స్, పవర్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్, ఎలక్ట్రానిక్స్ వంటి భాగాల తయారీ వరకు పూర్తిస్థాయి వ్యవస్థను రాష్ట్రంలో నిర్మించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. తద్వారా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, ఎగుమతులను ప్రోత్సహించడంతో పాటు, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారీలో భారతదేశాన్ని ప్రపంచ లీడర్‌గా నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వ్యూహంలో భాగంగా ఇప్పటికే శ్రీసిటీ ఏసీ, కూలింగ్ తయారీ రంగంలో రూ.12,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది.

# విశాఖ రైల్వేజోన్‌కు గెజిట్

(మొదటి పేజీ తరువాయి)

గల 'ఇచ్ఛాపురం నుంచి పలాస' వరకు గల మార్గాన్ని విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేసింది. గుంతకల్ డివిజన్ నుంచి 'రాయచూర్ -- వాడి సెక్షన్' సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ అయింది. రాయగడ డివిజన్లో ఇంతకముందున్న పలాస-ఇచ్ఛాపురం రైల్వే లైన్, ఇచ్ఛాపుర -- దువ్వాడ- విజయనగరం రైల్వే లైన్లు విశాఖ డివిజన్లో చేరాయి. అలాగే నౌపడ- పర్లాకిమిడి- బొబ్బిలి -- సాలూరు లైన్లు, సింహాచలం- వడ్లపూడి- విశాఖ జగ్గయ్యపాలెం రైల్వే లైన్లను విశాఖ డివిజన్లో విలీనం చేశారు. కోరాపుట్- కిరండోల్ లైన్ను విశాఖ, రాయగడ డివిజన్లకు సంయుక్తంగా కేటాయించారు. పగిడిపల్లి -- విష్ణుపురం మార్గాన్ని.. గుంటూరు డివిజన్ నుంచి సికింద్రాబాద్ డివిజన్‌కు మార్పు చేసింది. కొండపల్లి - - మోటుమర్రి మార్గాన్ని సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసింది. రాయగడ, విశాఖపట్నం డివిజన్ల మధ్య సింగపూర్ రోడ్ -- విజయనగరం కొత్త సరిహద్దు ఖరారు చేసింది. సౌత్‌కోస్ట్, ఈస్ట్‌కోస్ట్ రైల్వే డివిజన్ల మధ్య స్పష్టమైన సరిహద్దు కిలోమీటర్లను గెజిట్‌లో రైల్వే బోర్డు వెల్లడించింది. ఈ మార్పులన్నీ 2026 జూన్ ఒకటి నుంచి అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్‌లో రైల్వే బోర్డు స్పష్టం చేసింది.ఆరిలోవలో దక్షిణ కోస్తా రైల్వే శాశ్వత కార్యాలయ నిర్మాణం చేపట్టనున్నారు. వీఎంఆర్‌డిఏ డెక్‌లోని రెండు అంతస్తుల్లో దక్షిణ కోస్తా రైల్వే జీఎం తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేశారు.

## సంపాదకీయం

### ఎల్ నినో సూపర్ ఎల్ నినోగా ఎందుకు మారుతోందా...




ఈసారి ప్రకృతి తన వికృత రూపాన్ని ప్రదర్శించబోతోంది. 2026లో దేశం నిప్పుల కొలిమిలా మారుతోంది. రాబోయే రోజుల్లో ఆహార కొరత సామాన్యుడిని వేధించబోతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సూపర్ ఎల్ నినో కేవలం వాతావరణ మార్పు మాత్రమే కాదని దేశ ఆర్థిక వ్యవస్థను, సామాన్యుడి జీవనాన్ని అతలాకుతలం చేయగల శక్తి ఉంది. ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో సంభవించే ఒక అసాధారణ వాతావరణ పరిస్థితి. సాధారణంగా పసిఫిక్ మహాసముద్రం తూర్పు, మధ్య భాగాలలో నీటి ఉష్ణోగ్రతలు పెరగడాన్ని ఎల్ నినో అని పిలుస్తారు. సాధారణం పరిస్థితుల్లో భూమధ్యరేఖ వెంబడి వీచే ట్రేడ్ విండ్స్ వేడి నీటిని ఆసియా వైపు నెట్టివేస్తాయి. కానీ ఎల్ నినో సమయంలో ఈ పవనాలు బలహీనపడతాయి. దీని వల్ల వేడి నీరు వెనక్కి అమెరికా తీరం వైపు వెళుతుంది. ఈ మార్పుల వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ఫలితంగా ఒక చోట అతివృష్టి మరోచోట తీవ్రమైన కరవు ఏర్పడుతుంది. వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం, 2026లో ఏర్పడబోయే ఎల్ నినో గత 140 ఏళ్లలో అత్యంత శక్తివంతమైనదిగా ఉండబోతోంది. యూర్‌కు చెందిన అధునాతన వాతావరణ నమూనాలు దీనిని మెగా ఎల్ నినో గా అభివర్ణిస్తున్నారు. సముద్ర మట్టం ఉష్ణోగ్రతలుగా సాధారణం కంటే చాలా ఎక్కువగా పెరగడం వల్ల దీని ప్రభావం కూడా అంతే తీవ్రంగా ఉండబోతోంది. ఇది 1877 నాటి భయంకరమైన కరవు పరిస్థితులను గుర్తుకు తెచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. భారత్ దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. దేశంలోని దాదాపు 51 శాతం వ్యవసాయ పనులు వర్షంపై ఆధారపడి ఉన్నాయి. సూపర్ ఎల్ నో ప్రభావంతో 2026లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉంది. వర్షాలు సరిగా లేకుంటే పంట దిగుబడి తగ్గి, రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటారు. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు సరికొత్త రికార్డులను సృష్టించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తూర్పు, వాయవ్య, దక్షిణ భారత్‌లో సాధారణం కంటే ఎక్కువ వడగాల్పులు వీయవచ్చు. కేవలం పగటిపూట మాత్రమ కాదు, రాత్రి ఉష్ణోగ్రతలు కూడా అధికంగా ఉండటం వల్ల మానవ శరీరం చల్లబడే అవకాశం దొరకదు. ఇది ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. పంట ఉత్పత్తి తగ్గడం వల్ల ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్ని తాకవచ్చు. సాధారణ ఎల్ నినో సమయాల్లోనే ఆహార ధరలు 5 శాతం వరకు పెరుగుతాయి. సూపర్ ఎల్ నినో వస్తే మాత్రం ఈ పెరుగుదల మరింత ఎక్కువగా ఉండే ప్రమాదం ఉంది. ఇది సామాన్యుడిపై మోయలేని భారాన్ని మోపుతుంది. చెట్లు స్థానిక ఉష్ణోగ్రతను 12 డిగ్రీల వరకు తగ్గించ గలవు. కాబట్టి ఉన్న చెట్లను కాపాడుకోవడంతోపాటు కొత్త మొక్కలు నాటడం మంచిది. : ఎండ వేడికి ప్రజలు అబ్బా అంటున్నారు. ఉదయం 8 గంటల నుంచే భానుడి భగభగలు. బయటకు వెళితే చమటలు పట్టిస్తున్న వేడి సెగలు .ఇంట్లో ఉంటే ఉక్కపోత సెగలు. ఇదీ వేసవి పరిస్థితి. మధ్యాహ్నం తర్వాత పరిస్థితి మరింత దారుణం. బయటకు వెళితే క్షేమంగా తిరిగి వస్తామా అన్నట్లు ఉంది పరిస్థితి. కొందరు వేడి కారణంగా అనారోగ్యానికి గురవుతుండగా మరికొందరు వడదెబ్బతో ప్రాణాలు కోల్పోతున్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే డజన్ల కొద్దీ వడదెబ్బ మరణాలు సంభవించాయన్న వాస్తవం. ఈ సంక్షోభ తీవ్రతను స్పష్టం చేస్తోంది. ఏప్రిల్ నెలలోనే ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటిన నేపథ్యంలో మే నెలలో వడదెబ్బ ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుందోనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు రాకపోవడం ఉత్తమం. తగినంత నీరు తాగడం, ఓఆర్ఎస్ వాడటం ద్వారా డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, అడవుల సంరక్షణ ద్వారా దీర్ఘకాలికంగా ఇటువంటి వాతావరణ మార్పులను అడ్డుకోవచ్చు. వేసవి వచ్చిన ప్రతిసారి కలవరపెట్టే అంశం వడదెబ్బ. వడదెబ్బ బారిన పడి ప్రతిసారి అనేక మంది ప్రాణాలు కోల్పోతూ ఉండగా తెలుగు రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా ఈసారి కూడా మరణాలు నమోదయ్యాయి. తెలంగాణలో ఏప్రిల్ 25న ఒక్క రోజే ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ వేసవిలో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు సంభవించిన వడదెబ్బ మరణాల గురించి కచ్చితమైన సమాచారం లేకున్నా వివిధ రాష్ట్రాల్లో రోజూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిసింది. ఇందులో ఎక్కువగా పొలం పనులు చేసేవారు, పని మీద బయటకు వెళ్లిన వారే ఉంటున్నారు. ఏప్రిల్‌లో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల వరకు నమోదయ్యాయి. మే మాసంలో ఎండలు మరింత విరుచుకపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల్లో వడదెబ్బ మరణాలు పెరగవచ్చనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

# ఏపీలో గునపం- గొడ్డలి రాజకీయాలు



**విజయవాడ– సూర్య వాస్తవం:** వైసీపీ రాజకీయ వ్యూహాలు ఏంటో కానీ స్పందించాల్సిన వాటి మీద చాలా లేటుగా రియాక్ట్ అవుతారని అంటారు. అప్పటికే జరగాల్సినది జరిగిపోతుందని కూడా పార్టీలోనూ అంతర్మథనం చెందుతూ ఉంటారు. ప్రభుత్వంలో ఉన్నపుడు కానీ అంతకు ముందు విపక్షంలో ఉన్నపుడు కానీ ప్రత్యర్థులు చేసే ఘాటు విమర్శల మీద వెంటనే రియాక్ట్ కాకపోవడం వల్ల భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చిందని వైసీపీ నేతలు గుర్తు చేసుకుంటూ ఉంటారు. రాజకీయాల్లో టైం టైమింగ్ ఈ రెండూ చాలా ముఖ్యం. ఈ విషయంలో వైసీపీ ఎపుడూ వెనకబాటుతోనే ఉంటోంది అని అంటున్నారు. తెలుగుదేశం పార్టీ వైసీపీని విమర్శించే విషయంలో ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలతో సిద్ధంగా ఉంటుంది. అధికారంలో వైసీపీ ఉన్నప్పుడు అయిదేళ్ళూ జగన్‌ని సైకో అంటూ వైసీపీని సైకో పార్టీ అని విపరీతంగా టీడీపీ ప్రచారం చేసింది. దానిని వైసీపీ సీరియస్ గా తీసుకోలేదు, ఫలితాలు వచ్చిన తరువాత ఏమి జరిగింది అన్నది బోధపడింది అని అంటున్నారు. ఇపుడు కొత్తగా గొడ్డలి పార్టీ అని వైసీపీకి పేరు పెట్టి టీడీపీ పెద్ద ఎత్తున జనంలోకి దానిని ప్రచారం చేస్తోంది. ఇది చాలా రోజులుగా జరుగుతోంది. అయితే వైసీపీ ఇపుడు ఆలస్యంగా మేలుకొంది. అందుకే వరసబెట్టి తమ పార్టీకి చెందిన మాజీ మంత్రుల చేత కౌంటర్లు ఇప్పిస్తోంది. ఇక మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధనరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ తమది గొడ్డలి పార్టీ అని ప్రచారం చేస్తున్న చంద్రబాబు మీద తీవ్ర విమర్శలు చేశారు. మామ పార్టీకి గునపం పెట్టి వెన్నుపోటు పొడిచింది బాబు కాదా అని ప్రశ్నించారు. ఆ మీదట ప్రతీ ఎన్నికల్లో ప్రజలకు హామీలు ఇవ్వడం వాటిని నెరవేర్చకుండా గునపంతో జనాలను వెన్నుపోటు పొడవడం కూడా బాబుకు అలవాటే అని ఆయన ఫైర్ అయ్యారు. మీ పార్టీ గునపం పార్టీ అందుకే గునపం గుర్తునే పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఆయన తరహాలో మరింత మంది మాజీ మంత్రులు నాయకులు కూడా టీడీపీ మీద విమర్శలు చేస్తున్నారు.ఈ తరహా విమర్శలు కానీ ప్రచారం కానీ న్యూట్రల్ సెక్షన్లలో తీవ్రమైన ప్రభావం చూపిస్తాయని అంటున్నారు విద్యావంతులు మేధావులు అలాగే చదువరులు ఉద్యోగస్తులు తటస్థులలో వీటి మీద చర్చ సాగుతూ ఉంటుంది. ఈ సెక్షన్లు ఎన్నికల సమయంలో కీలకంగా మారుతారు. మౌత్ పబ్లిసిటీ ద్వారా వీరి అభిప్రాయాలు మిగిలిన జనాలకు చేరి ఫలితం మీద పడుతుంది అన్న విశ్లేషణలు ఉన్నాయి. అందుకే టీడీపీ వైసీపీ విషయంలో ఎప్పటికపుడు కొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతోంది. కానీ వైసీపీ మాత్రం ఇవేమీ పట్టినట్లుగా ఉండడం వల్ల ఇబ్బంది పడుతోంది అని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.

సరికొత్త విధానానికి ప్రభుత్వం శ్రీకారం.. ఇపుడు గొడ్డలి అంటే వైసీపీ గుర్తుకు వచ్చేలా ఉధృతమైన ప్రచారం సాగిన నేపథ్యంలో వైసీపీ గునపం అని వెన్నుపోటు అని టీడీపీ మీద కౌంటర్లు వేస్తోంది. మరి ఇవి జనంలోకి ఏ మేరకు వెళ్తాయి ఒక వేళ వెళ్తే ఈ రెండింటి మీద జనాలలో చర్చ జరిగి వారు ఏ వైపు మొగ్గు చూపిస్తారు అన్నది చూడాల్సి ఉంది. ఇవన్నీ పక్కన పెడితే గొడ్డలి పార్టీ అని అంటూంటే వైసీపీకి ఎక్కడో గట్టిగా గుచ్చుకుంటోంది అని అంటున్నారు. మరి వైసీపీ సున్నితత్వం మీదనే టీడీపీ దెబ్బ కొడుతూ రాజకీయ రచ్చకు తెర తీస్తోందా అన్నదే అసలైన చర్చ.

# గంజాయి వినియోగదారుల గుర్తింపునకు నూతన మెడికల్ టెస్ట్ కిట్లు

- ఇప్పటి నుండీ డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో గంజాయి సేవనంపై జిల్లావ్యాప్తంగా పోలీసుల టెస్ట్‌లు
- గంజాయి రహిత జిల్లా కోసం అనంతపురం పోలీసుల కీలక అడుగు... సహకరించాలని ప్రజలకు పిలుపు
- జిల్లా పోలీసుల చేతుల్లో ప్రస్తుతం అందుబాటులో వెయ్యి మెడికల్ టెస్ట్ కిట్లు...
- మరో 10 వేల కిట్లు కోసం ఆర్డర్ పెట్టిన అనంత పోలీస్
-- జిల్లా ఎస్పీపి.జగదీష్




**అనంతపురం – సూర్య వాస్తవం**

జిల్లా వ్యాప్తంగా ఇకనుండీ డ్రంకన్ డ్రైవ్ తరహాలో గంజాయి సేవించే వారిని గుర్తించేందుకు మెడికల్ టెస్ట్ కిట్లు ఉపయోగిస్తున్నామని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖ్రూా గారు పేర్కొన్నారు. గంజాయి అనర్థాలపై ఇది వరకు విద్యాసంస్థలు, కాలనీలు మరియు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం తీసుకు రావడం జరిగిందన్నారు. అంతేకాకుండా... గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటూ పదే పదే నేరాలకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలు శిక్షలు అమలు చేయడం జరిగిందన్నారు. ఈరోజు నుండి అనంతపురం జిల్లాలో నూతన సాంకేతి కతతో గంజాయి సేవించే వారిని గుర్తించేందుకు ప్రత్యేక మెడికల్ టెస్ట్ కిట్లను ప్రవేశపెట్టామని, వీటి ద్వారా పాజిటివ్‌గా వచ్చిన వారి నుంచి సరఫరా మార్గాలపై కీలక సమాచారం సేకరిస్తామని తెలిపారు. అలాగే, గంజాయి వినియోగదారుల్లో మార్పు తీసుకురావడానికి కౌన్సెలింగ్ మరియు పునరావాస చర్యలు కూడా చేపడుతున్నామని చెప్పారు. గంజాయి సేవించే అనుమానాస్పద వ్యక్తులు, విద్యా సంస్థలలో గంజాయి వినియోగం గురించి తగిన సమాచారం ఆధారంగా గంజాయి టెస్టులు చేసే విధానమును ప్రవేశ పెట్టనున్నామన్నారు. పదే పదే టెస్టుల్లో పాజిటివ్‌గా వస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించి గంజాయి రహిత అనంతపురం జిల్లాను సాధించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి సంబంధిత సమాచారం ఉంటే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 మరియు 112 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం సబ్-డివిజన్ డీఎస్పీ రవిబాబు, ఈగల్ నోడల్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ జైపాల్ రెడ్డి, ఈగల్ సెల్ అనంతపురం ఎస్సై హనుమంతు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్కారీ స్కూళ్లపై టీడీపీ పబ్లిక్ స్టంట్

**గుంటూరు– సూర్య వాస్తవం**

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టామని వైసిపి గొప్పగా చెప్పుకుంది. తన అనుకూల మీడియాలో గొప్పగా రాసుకుంది. ఓ పాఠశాల విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠాలను బట్టి పట్టించి.. జగన్ ముందు వల్లె వేయించింది. ఆ విద్యార్థులు మాట్లాడే తీరు.. వ్యవహరిస్తున్న తీరు ఒక రకంగా పిఆర్ స్టంట్ లాగా అనిపించింది. నిజానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడడం మంచిదే. కాకపోతే ఏదో మొక్కుబడి వ్యవహారం లాగా దానిని మార్చడమే అసలైన ఇబ్బంది. వైసిపి దానిని చేసింది. దాని వెనుక ఉన్న అసలు కోణాన్ని నాడు టిడిపి బయట పెట్టింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో విద్యా వ్యవస్థను పూర్తిగా గాడిలో పెట్టేందుకు లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. ఉపాధ్యాయులపై ఒత్తిడి లేకుండా.. స్వేచ్ఛాయుత వాతావరణంలో పని చేసేలా ప్రణాళికలు రూపొందించారు. మెరుగైన ఫలితాలు సాధ్యం కావాలని వారికి పదే పదే చెప్పేవారు. అలాగని బండెడు చాకిరి చేయాలని అనేవారు కాదు. అందువల్లే ఏపీలో ఈసారి పది ఫలితాలు రికార్డు స్థాయిలో వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అంతకుమించి అనే స్థాయిలో మార్కులు సాధించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులకు నిదర్శనంగా నిలిచారు.ఆమధ్య ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాక్ అసెంబ్లీ నిర్వహించింది. కొంతమంది విద్యార్థులను ఈ కార్యక్రమానికి ఎంపిక చేసింది అందులో కొంతమంది విద్యార్థులు ఎమ్మెల్యేలుగా.. ప్రతిపక్ష పార్టీకి సంబంధిం చిన నాయకులుగా.. ముఖ్యమంత్రిగా .. మంత్రులుగా వ్యవహరించారు. మాక్ అసెంబ్లీలో స్పీకర్ పాత్రలో నటించిన స్వాతి ఇటీవల టెన్త్ ఫలితాలలో టాప్ ర్యాంక్ సాధించింది. ఆమె ఏకంగా 594 మార్కులు పొందింది. ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వీర ఉదయశ్రీ 592 మార్కులు సాధించింది. ప్రతిపక్షపాత్రలో నటించిన సౌమ్య 571 మార్కులు పొందింది. ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా వ్యవహరించినవారు 580 కి పైగా మార్కులు సాధించారు.ఇదంతా కూడా నారా లోకేష్ ముందు చూపుకు నిదర్శనం. ఎందుకంటే పాఠశాలలోనే దేశ భవిష్యత్తు నిర్మితమ వుతుంది.

పాఠశాలలలోనే విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. దీనిని పూర్తిగా నమ్మిన లోకేష్.. అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు. అందువల్లే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 10 ఫలితాలలో అద్భుతమైన ఫలితాలను సాధించారు. ఇటువంటి పనులు వైసిపికి చేతకావు. ఆ పార్టీ చేయలేదు కూడా..

# ఉరవకొండ నియోజకవర్గంలో పేదలకు ఆర్థిక భరోసా

**- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్**



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఆపదలో ఉన్న పేదవారిని ఆదుకోవడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇస్తూ, కౌకుంట్ల గ్రామంలో మంత్రి ఈ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 101 మంది లబ్ధిదారులకు రూ. 36.16 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఉరవకొండ మండలంలోని 42 మందికి, కూడేరు 12 మందికి, వజ్రకరూరు 25 మందికి, విడపనకల్లు 12 మందికి, బె ళుగుప్ప మండలంలోని 10 మందికి చెక్కులను ఇచ్చారు.ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయాన్ని బాధితులు తమ ఆరోగ్య అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికమంత్రి సూచించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విజయ్ భాస్కర్, టీడీపీ నాయకులు మల్లికార్జున, తిప్పయ్య పాల్గొన్నారు.

# రెండవ రోజు ప్రజాదర్బార్‌లో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** ఉరవకొండ మండలం, కౌకుంట్ల గ్రామంలోని మంత్రి క్యాంపు కార్యాలయం. ప్రజల ముంగిటకే పాలనను తీసుకెళ్లడం, సమస్యల తక్షణ పరిష్కారం.రెండో రోజు కూడా ప్రజల నుండి భారీ స్థాయిలో అర్జీలను స్వీకరించిన మంత్రి. ప్రజలు విన్నవించిన ప్రధాన ప్రజాదర్బార్‌కు విచ్చేసిన బాధితులు ప్రధానంగా ఈ క్రింది అంశాలపై మంత్రికి మొరపెట్టుకున్నారు. కొత్త పెన్షన్ల మంజూరు, సాంకేతిక కారణాలతో ఆగిపోయిన పాత పెన్షన్ల పునరుద్ధరణ. **ఇళ్ల స్థలాలు:** నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ, స్థలాల కేటాయింపు. మౌలిక సదుపాయాలు గ్రామాల్లో వెలగని వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఎద్దడి. మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఈ ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశం. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం. అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటాం.

# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం

**- జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కేడిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్**





**బనగానపల్లె – సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని కే డి సి ఎం ఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ పేర్కొన్నారు మంగళవారం బనగానపల్లె పట్టణంలోని మార్కెట్ యార్డులో కె డి సి ఎం ఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్, మార్కెట్ యార్డు చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డిలు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నట్లు తెలిపారు రైతులకు మద్దతు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కందులు శనగలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు జొన్నలు 3699 రూపాయల మద్దతు ధరకు సివిల్ సప్లై ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అన్నింటిని నెరవేరుస్తున్నట్లు తెలిపారు అన్నదాత సుఖీభవ 20,000 ,వృద్ధులకు 4000, శ్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేస్తున్నట్లు తెలిపారు. జొన్నల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, కె డి సి ఎం ఎస్ బిజినెస్ మేనేజర్ రాజేష్, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు కార్యదర్శి భాస్కర్, కేడీసీఎంఎస్ మేనేజర్ శంకర్, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# 'ఎల్ నినో' సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం

**- రెండవ రోజు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ**



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం**

సింహాద్రిపురం రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ డి ఏ రామమోహన్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో, భవిష్యత్తులో పొంచి ఉన్న 'ఎల్ నినో' ప్రభావం నుండి పంటలను ఎలా కాపాడుకోవాలనే అంశంపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఏ డి ఏ రామమోహన్ రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి ఎమ్ ఏ ఓ రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. వాతావరణ మార్పుల వల్ల కలిగే బెట్ట పరిస్థితులను తట్టుకోవడానికి ప్రకృతి వ్యవసాయమే సరైన మార్గమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, పర్యావరణహిత పద్ధతుల్లో పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కోరారు.పీఎండీఎస్, హాఫ్ మూన్ పద్ధతులు మండల వ్యవసాయ విస్తరణాధికారి ఏఈఓ అభిలాష్ మాట్లాడుతూ, సిబ్బందికి ఈ రెండు రోజుల్లో పలు కీలక అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.ముందస్తు రుతుపవన వర్షాలకు ముందే పొడి నేలలో విత్తే పద్ధతిపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. హాఫ్ మూన్,తేమను నిలిపి ఉంచే నీటి సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. వేసవిలో భూమిలోని తేమ ఆవిరి కాకుండా పంట వ్యర్థాలతో భూమిని కప్పి ఉంచే విధానంపై శ్రీనివాస్ వివరించారు. కరువు పరిస్థితులను తట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఐ.వి.రమణ సూచించారు.

**ప్రయోగాత్మక పరిశీలన**

శిక్షణలో భాగంగా మొదటి రోజు,పి.ఎం.డి.ఎస్ పద్ధతిలో సాగు చేసిన పొలాలను సిబ్బంది స్వయంగా సందర్శించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ నీటితో కూడా పంటలు ఎలా పచ్చగా ఉన్నాయో గమనించి,ఆ మెళకువలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎంటిలు శ్రీనివాసులు,రామకృష్ణ శిక్షణ అందించగా, రైతు సేవా కేంద్ర సిబ్బంది రిబిక, జయమ్మ, ఐ.సి.ఆర్.పిలు, బి.ఆర్.సి ఓనర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ప్రతి రైతుకూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి,ఎల్ నినో వంటి ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను కాపాడటమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యం అని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.





# కిషోరి వికాసంపై శిక్షణ

**-బాలల ఉజ్వల భవిష్యత్తుకు దిశానిర్దేశం**

**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి వేసవి సెలవుల్లో బాలబాలికల సమగ్ర అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కిషోరి వికాసం' ప్రత్యేక శిక్షణ కార్యక్రమం గుత్తిలోని 'హాండ్స్' స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఐసిడిఎస్ ప్రాజెక్ట్, హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అగ్రో ఫారెస్ట్రీపై హాండ్స్ సీఈవో ఎం.ఎన్. స్వామి, కలెక్టర్ కి అగ్రో ఫారెస్ట్రీ కార్బన్ క్రెడిట్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. దీనిపై కలెక్టర్ గారు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ గశిక్షణ పొందుతున్న బాలబాలికలతో నేరుగా సంభాషించారు. తాము నేర్చుకున్న విషయాలను తోటి పిల్లలకు, తల్లిదండ్రులకు వివరించాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ శిక్షణా శిబిరంలో బాలబాలికలకు కింది అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, అనీమియా రక్తహీనత నివారణ, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం. స్వీయ అవగాహన, ఆర్థిక నిర్వహణ, కెరీర్ మార్గదర్శకత్వం. చట్టాలపై అవగాహన, బాల్య వివాహాల నివారణ. స్మార్ట్‌ఫోన్ సద్వినియోగం, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు. డిసిపిఓ మాట్లాడుతూ.. బాల్య వివాహాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పిల్లల అభ్యున్నతికి హాండ్స్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తి సీడీపీఓ ఎల్లమ్మ, తహసీల్దార్ పుణ్యవతి, మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, మెడికల్ ఆఫీసర్ ఆసియా అంజుమ్, హాండ్స్ ప్రెసిడెంట్ అలివేలమ్మ, ఇతర ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సుమారు 70 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత బాలబాలికలకు తమ హక్కులు, భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహన లభిస్తుందని నిర్వాహకులు ధీమా వ్యక్తం చేశారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం:** ఇటీవల వివాహం చేసుకున్న గిడ్డంగివారిపల్లె నివాసి గుండె ప్రభాకర్ నాయుడు కుమారుడిని, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగిపల్లి భాస్కర్, ఏమిరెడ్డి క్రిష్ణారెడ్డి, డివి సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధితోనే సమాజ ప్రగతి

**- సిఐటియు జిల్లా నాయకుడు గఫూర్**



**పులివెందుల – సూర్య వాస్తవం:** ఒక సమాజం ఎంతవరకు అభివృద్ధి చెందిందో తెలుసుకోవాలంటే,ఆ సమాజంలోని మహిళల స్థితిగతులను చూడాలి అని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు గఫూర్ పేర్కొన్నారు. మంగళ వారం కార్ల్ మార్క్స్ 208వ జయంతిని పురస్కరిం చుకుని పులివెందులలోని గఫూర్ డ్రైవింగ్ స్కూల్‌లో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ,దేశాభివృద్ధి అంటే కేవలం ఆకాశ హర్మ్యాలు,భవనాలు నిర్మించడం కాదని, ప్రజలందరూ సమానంగా అభివృద్ధి చెందినప్పుడే అది నిజమైన ప్రగతి అని మార్క్స్ సిద్ధాంతాలను ఉటంకించారు. కుల మత విభేదాలను రేకెత్తించి,కార్మికులను విడదీస్తూ చేసే అభివృద్ధి సమాజానికి మేలు చేయదని ఆయన విమర్శించారు. మార్క్స్ రచించిన దాస్ క్యాపిటల్ గ్రంథం నేటికీ ప్రపంచ పెట్టుబడిదారీ విధానానికి సవాలుగా నిలుస్తోందని,కార్మికుల హక్కుల హరణను అది ముందే హెచ్చరించిందని తెలిపారు.భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక హక్కులు మార్క్స్ సిద్ధాంతాల స్ఫూర్తితో వచ్చినవేనని,అంబేద్కర్‌పై కూడా మార్క్స్ ఆలోచనా ప్రభావం ఉందని గఫూర్ అభిప్రాయపడ్డారు. నేడు పాలకులు తీసుకొస్తున్న సంస్కరణలు కార్మికుల హక్కులను కాలరాస్తూ, పెట్టుబడిదారులకు స్వర్గధామంగా మారుతున్నాయని ఈ పరిణామాలను అర్థం చేసుకోవాలంటే మేధావులు, కార్మికులు మార్క్స్ సిద్ధాంతాలను అధ్యయనం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు గఫూర్ తెలిపారు.?ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు చిన్న నరసింహులు మరియు ఇతర సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ



**వేముల– సూర్య వాస్తవం:** వేమల మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం వ్యవసాయ అధికారి జీపీ జిపి ఓబులేసు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల అమ్మకాలు నిల్వ తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎరువులను ప్రభుత్వం ధరలకు విక్రయించాలని, రసీదులను కొనుగోలు దారులకు ఇవ్వాలని, ఈపీఓఎస్ ద్వారా ( బయోమెట్రిక్ ) విధానంలో ఎరువులు అమ్మకాలు జరపాలన్నారు. ఈ తనిఖీల్లో ఏఈఓ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణతోనే ఆరోగ్య రక్షణ

## - మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**సింహాద్రిపురం– సూర్య వాస్తవం:** సింహద్రిపురం మండలం బిదినంచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు ఆశా కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

**దోమకాటు – వ్యాధులు:** దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వీటి పట్ల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు.

**పరిసరాల పరిశుభ్రత:** ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, డబ్బాలు, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని పేర్కొన్నారు.

**వ్యక్తిగత జాగ్రత్తలు:** రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలని, ఒంటి నిండా బట్టలు ధరించడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు.

**ఆశా కార్యకర్తల పాత్ర:** జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరి నుండి రక్త నమూనాలను సేకరించి, సకాలంలో పరీక్షలు నిర్వహించాలని ఆశా కార్యకర్తలకు సిద్దయ్య సూచించారు. ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో "ఫ్రైడే – డ్రై డే" (శుక్రవారం పొడి దినం) కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, తద్వారా దోమల ఉత్పత్తిని ప్రాథమిక దశలోనే అరికట్టవచ్చని సుకుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్ పద్మావతి, సూపర్ వైజర్ విజయలక్ష్మి సి.హెచ్.ఓ లు దిలీషాద్, లీల, పవిత్ర, స్థానిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతంగా "ఉచిత కంటి" ఆపరేషన్లు !



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం :**
పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో విజయవంతంగా కంటి ఆపరేషన్లు జరిగాయని ఆసుపత్రి కోఆర్డినేటర్ అరులు తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం యందు వైద్య పరీక్షల అనంతరం ఆపరేషన్లు చేయించుకున్న వారికి సలహాలు, సూచనలు అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....
బెంగళూరు చిట్టెం హనుమాన్ ప్రసాద్, చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి సహకారంతో అత్యాధునిక పరికరాలతో కంటి వైద్య పరీక్షలు, ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చెక్క గోపాల్(కిరాణం షాపు) కుటుంబం, సముద్రాల నాగరాజు (పచ్చ బంకు) కుటుంబం ఆధ్వర్యంలో కంటి ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు అన్నదానం, బెంగళూరు వాసవి అన్నదాన ట్రస్ట్ నిర్వాహకులు సీతారామ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో ఉదయం 22 మందికి ఆపరేషన్ లు మరియు దాదాపు 110 మందికి వైద్య పరీక్షలు చేశా మని శంకర నేత్రాలయ ఆసుపత్రి కోఆర్డినేటర్స్ అరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఆర్. డబ్ల్యూ. ఎస్. అధికారి కృష్ణా నాయక్, పూర్వ విద్యార్థులు వీరేశప్ప, అడ్వకేట్ సురేష్ కుమార్, యువ స్పందన సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సురేంద్ర, లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు, సభ్యులు మధు, రమేష్, గిరి, రాజేశ్వరి, వాలంటీర్లు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పాలెటమ్మ విగ్రహ ప్రతిష్ట

### - పాల్గొన్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి




**వేంపల్లె – సూర్య వాస్తవం :** వేంపల్లి మండలం, ముత్తుకూరు గ్రామంలో వెలసిన శ్రీ పాలెటమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ముత్తుకూరు గ్రామ ప్రజలు పాడిపంటలతో, సుఖసంతో షాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జా మైసూరా రెడ్డి (కడప పార్లమెంట్ మాజీ కార్యదర్శి), తాళ్ళపల్లి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు



**బనగానపల్లె –సూర్య వాస్తవం :** బనగానపల్లె పట్టణంలోని కోనాపురం నారాయణరెడ్డి 121 సర్వే నెంబర్ చుక్కల భూమిని పట్టా భూమిగా మార్చడానికి బనగానపల్లె కరెంట్ ఆఫీస్ దగ్గర 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మండల సర్వేయర్ హుస్సేన్ భాష బనగానపల్లె తాసిల్దార్ రాజీవ్ రెడ్డి కి అక్కడినుండే సర్వేర్ హుస్సేన్ భాషతో ఫోన్లో మాట్లాడించిన ఏసీబీ డిఎస్పి సోమన్న, 50,000 డబ్బులు తీసుకుని బనగానపల్లె తాసిల్దార్ కార్యాలయానికి రావాలని ఫోన్లో మాట్లాడిన బనగానపల్లె ఎంఆర్ఓ రాజీవ్ రెడ్డి మండల సర్వేయర్ హుస్సేన్ భాష ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తులసి రెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** వేంపల్లె మండలం,గిడ్డంగి వారి పల్లెలో మంగళవారం నూతన వధూవరులు రమ్యలత,సాయి గౌతమ్ లను రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, శాసనమండలి సభ్యులు, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సంబంధాలలో దాంపత్య బంధం అన్నిటికంటే పవిత్రమైనదని, ముఖ్యమైనదని ఈ బంధానికి పెళ్లి చట్టబద్ధత,సామాజిక భద్రత కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ, నామా వినయ్, గండి దేవస్థానం మాజీ చైర్మన్ రమణ, తెలుగుదేశం నాయకులు డాక్టర్ సుబ్బారెడ్డి,మల్లంగి గోపాల్ రెడ్డి,మల్లంగి భాస్కర్ రెడ్డి,వేమిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వరుని తల్లిదండ్రులు శ్రీమతి గుండే లీలావతి, గుండే ప్రభాకర్ నాయుడు నాయకులను సాదర పూర్వకంగా ఆహ్వానించారు.

## లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి



**గుత్తి –సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో వున్నా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే రైతులు పత్తి,ఇతర విత్తనాలు కొనుగోలు చేయాలని ఏడీఏలు కళ్యాణ్ కుమార్, వెంకట రాముడు సూచించారు.గు త్తిలోని బాలాజీ,సింధు,చౌడేశ్వరి తదితర 7 ఫర్టిలైజర్స్ షాపులను మం గళవారం తనిఖీ చేశారు.నకిలీ పత్తి విత్తనాల విక్రయాలపై ఆరా తీశారు. వారు మాట్లాడుతూ.నకిలీ విత్తనా లను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏవో ముస్తాక్ పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్యలతో ప్రజల ఇబ్బందులు

### - దుర్వాసనతో అనారోగ్యం పాలు



**పులివెందుల– సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు రిషి స్కూల్ ఎదురుగా శిరిడి సాయిబాబా ఆలయం వెనుక భాగంలో ఉన్న డ్రైనేజ్ మ్యాన్ హోల్ నుండి మురుగునీరు బయటకి ప్రవహించి దుర్వాసనతో ఆ ప్రాంతవాసులు అనారోగ్య పాలవుతున్నారని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి మ్యాన్ హోల్ లీక్ అవుతూ మురుగునీరు రోడ్డుపై కాలువల ప్రవహించడం వలన దుర్వాసన మరియు అటుగా వెళుతున్న పాదచారులకు వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఈ విషయాలను మున్సిపల్ అధికారులకు పలుమార్లు తెలిపినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు డ్రైనేజ్ సమస్య తీర్చాలని ఆ ప్రాంతవాసులు తెలియజేసుకుంటున్నారు.

## వివాహ శుభకార్యానికి ఆర్థిక సాయం

### - గ్రామంలో హర్షం



**చెన్నూరు– సూర్య వాస్తవం :** మండలంలోని ఉప్పరపల్లి హరిజనవాడకు చెందిన (గోటూరు) కమ్మగిరి వెంకటసుబ్బయ్య కుమార్తె వైష్ణవి వివాహ శుభకార్యాన్ని పురస్కరించుకుని అదే గ్రామానికి చెందిన ఆవుల నాగమల్లారెడ్డి (భీమ) తన తల్లి ఆవుల సుబ్బమ్మ గారి జ్ఞాపకార్థం ఆడబిడ్డకు పసుపు కుంకుమ కింద రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాగమల్లారెడ్డి స్వయంగా పెళ్లి కుమార్తె వైష్ణవికి ఆర్థిక సహాయం అందజేసి, ఆమెకు ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామంలోని ఆడబిడ్డల వివాహాలకు తోడ్పాటు అందించడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. తన తల్లి సుబ్బమ్మ గారి సేవా భావాన్ని స్మరించుకుంటూ ఈ సహాయం చేయడం జరిగిందని తెలిపారు. వైష్ణవి కుటుంబ సభ్యులు ఈ సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సహాయం తమ కుటుంబానికి ఎంతో ఉపశమనం కలిగించిందని వారు తెలిపారు. గ్రామ పెద్దలు, స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని నాగమల్లారెడ్డి సేవా మనసును ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామంలో సానుకూల వాతావరణం నెలకొంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇలాంటి సహాయాలు మరింత ప్రోత్సాహం కలిగిస్తాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంపై శ్రద్ధ వహించాలి

### - జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్. వెంకట ప్రవీణ్ కుమార్



**చెన్నూరు– సూర్య వాస్తవం :**
అధికంగా రసాయన ఎరువులు, పురుగు మందులు వాడటం వలన భూమి నిస్సారమై భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని, ఈ నేపథ్యంలో రైతులు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ప్రోగ్రాం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్. వెంకట ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని బయనపల్లెలో నేచురల్ ఫార్మింగ్ -- నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో రైతులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మాట్లాడుతూ, రసాయనాల అధిక వినియోగం కారణంగా భూమి సారాన్ని కోల్పోవడంతో పాటు నీటి వనరులు కూడా కాలుష్యానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను ప్రకృతి వ్యవసాయ వైపు మళ్లించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. పంట వేసిన దశ నుండి కోత వరకు ప్రకృతి వ్యవసాయ విధానాలు అనుసరించడం ద్వారా భూమిలో సేంద్రీయ కార్బన్ శాతం పెరిగి భూసారాన్ని కాపాడవచ్చని వివరించారు. అలాగే చెన్నూరు ప్రకృతి వనరుల కేంద్రం వద్ద వివిధ రకాల కషాయాలు, పీఎం డీఎస్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి పావని, డీఎంఎం టీ గంగిరెడ్డి, యూనిట్ ఇన్చార్జులు వెంకటయ్య, శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్‌గా మహబూబ్ బాషా నియామకం

**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందులకు చెందిన మహబూబ్ బాషా రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరి టీవీఎస్ షోరూం పైన గల రాష్ట్ర ఉర్దూ అకాడమీ కార్యాలయంలో సోమవారం ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షిబ్లీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గుడ్ విల్ ఇబ్రహీం, రాష్ట్ర వక్ బోర్డు మెంబర్ షేక్ అక్రమ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ పాతావుల్లా ఆధ్వర్యంలో ఘనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గా మహబూబ్ బాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్‌కి పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి కి తన పదవికి సహకరించిన టిడిపి నాయకులకు శ్రేణులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉర్దూ అకాడమీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఈ పదవి నాకు గౌరవం మాత్రమే కాదు, ఇది ప్రజల పట్ల ముఖ్యంగా మైనారిటీల పట్ల నా బాధ్యతను మరింతగా పెంచిన ఒక పవిత్రమైన బాధ్యత అని, మాటలకే పరిమితం చేయకుండా కార్యచరణ స్థాయిలో బలోపేతం చేయడం మైనారిటీల హక్కులు అవకాశాలు మరియు అభివృద్ధి కోసం ధైర్యంగా ముందడుగు వేయడం మా లక్ష్యం అని, ఈ సందర్భం గా రాష్ట్రంలోనే ఒక ఆదర్శ సంస్థగా నిలబెట్టే దిశగా, కృషి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు, ఈ సందర్భంగా తనకు ఆశీస్సులు అందించిన అకాడమీ సభ్యులు కూటమి నాయకులు, నా వెంట నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డైనింగ్ హాల్, వంటగది ఏర్పాటుకు కృషి చేయండి


### - టీడీపీ ఇన్‌ఛార్జి రఘునాథ్ రెడ్డికీ హెచ్‌ఎం, ఉపాధ్యాయుల వినతి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు సంబంధించి మధ్యాహ్న భోజన సదుపాయానికీ అవసరమైన డైనింగ్ హాల్, వంటగది ఏర్పాటుకు కృషి చేయాలని వేంపల్లె మండలం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ అజ్జగుట్టు రఘునాథ్ రెడ్డిని పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయుడు ధర్మారెడ్డి కోరారు. మంగళవారం వినతిపత్రాన్ని అందజేసి, విధ్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు 850 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వీరందరికీ నూతన భవన సదుపాయాలు కల్పించినప్పటికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటుకు అవసరమైన వంటగది, భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ లేకపోవడంతో విధ్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. తుఫాను, వర్షాలు కురిసినప్పుడు విధ్యార్థులు తడుస్తూ భోజనం చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. అలాగే సాధారణ సమయంలో క్రీడా మైదానం, చెట్ల కింద, నెలపై కూర్చుని తినడం వల్ల దుమ్ము, ధూళి తమ భోజన ప్లేట్ ల్లో పడడంచేత ఆహారాన్ని డస్ట్ బిన్ లలో పడేస్తున్నారని, దీంతో విధ్యార్థులు పస్తులు ఉన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. వీటన్నింటినీ గుర్తించి విధ్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ హాల్, వంట గది ఏర్పాటుకు కృషి చేయాలని రఘునాథ్ రెడ్డికి విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన వీటి పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకీ అవసరమైన మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ స్టాలిన్ ఐజాక్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, టిడిపి నాయకులు వేమాకుమార్, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం

### - దళిత సంఘాల ఐక్య జేఏసీ ...




**అనంతపురం – సూర్య వాస్తవం :** మనం దినపత్రిక సీనియర్ పాత్రికేయుడు లక్ష్మీనారాయణపై ఇంటికెళ్లి విచక్షణారహితంగా జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన దళిత కులాల ఐక్య జేఏసీ నాయకులు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో భవిష్యత్ కార్యాచరణ సమావేశం నిర్వహించారు. తక్షణం నిందితురాలైనా శ్రీ గీతం ప్రిన్సిపాల్ మనీషా నాయర్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పాత్రికేయుడు లక్ష్మీనారాయణను దుండగులు కొట్టినట్లుగా పక్కాగా ఆడియోలు వీడియోలు ఉన్నప్పటికీ ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడం చాలా దారుణం అన్నారు. దోషులు ఎంతటి వారైనా శిక్షపడే వరకు ఉద్యమిస్తామని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ సాకే హరి, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిందనూరు నాగరాజు, కార్యదర్శి గద్దెల నాగభూషణం, సీనియర్ ఉద్యమకారుడు చిన్న ఆంజనేయులు, మద్దిల చెరువు మల్లీ, ఏఐఎస్ఎఫ్ కుల్లాయి స్వామి, శంకర్, దండోరా నాయకులు కుంటిమద్ది ఓబులేషు, విష్ణు, సురేష్, ఎమ్మార్పీఎస్ కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఆన్‌లైన్ గేమింగ్ ముఠా అరెస్ట్...!

**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** ఫిలిప్పీన్స్ కేంద్రంగా సాగుతున్న ఈ ఆన్‌లైన్ గేమింగ్ నెట్‌వర్క్‌ను సాంకేతిక పరిజ్ఞానంతో ఛేదించి, పదిమంది నిందితులను అరెస్ట్ చేశారు. ఫిలిప్పీన్స్ వేదికగా 'డ్రీమ్ ప్లే' యాప్ ద్వారా ఈ దందా కొనసాగుతున్నట్లు గుర్తించారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో ఆకస్మిక దాడులు నిర్వహించిన పోలీసులు పదిమంది నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ముఠాకు ప్రధాన సూత్రధారి శివ అనే వ్యక్తి. అతడు ప్రస్తుతం ఫిలిప్పీన్స్ నుంచి ఈ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. ఇండియాలో సేకరించిన సిమ్ కార్డులను ఎవరికీ అనుమానం రాకుండా కార్గో జీన్స్ ప్యాంట్ల జేబుల్లో దాచి ఫిలిప్పీన్స్‌కు పంపేవారు. స్థానికులకు ఆశ చూపి, ఒక్కో బ్యాంకు ఖాతాకు రూ. 10,000 చెల్లించి వారి పేర్లతో ఖాతాలు తెరిపించేవారు. నిందితులందరూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమై అంతర్జాతీయ స్థాయిలో ఈ నెట్‌వర్క్‌ను విస్తరించారు.






ఫోన్ పే లావాదేవీల ద్వారా బెట్టింగ్ సొమ్మును మళ్లించే వారు. పోలీసుల సోదాల్లో సుమారు రూ. 60 లక్షల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 15 మొబైల్ ఫోన్లు, 15 సిమ్ కార్డులు, 13 ఎటిఎం కార్డులు, ఎక్స్ యు వి 700 కారు, 4 బైకులు, ల్యాప్‌టాప్‌లు ఉన్నాయి.

### క్రికెట్ బెట్టింగ్ జోలికెళ్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ పి.జగదీష్

ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ మీడియాతో మాట్లాడారు. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడితే తప్పించుకోలేరని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ జోలికెళ్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఆన్‌లైన్ గేమింగ్ వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని తెలిపారు. బెట్టింగ్, గేమింగ్‌పై సాంకేతిక నిఘా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఐపీఎల్ సమయంలో బెట్టింగ్ ముఠాలు ఇలాంటి వినూత్న పద్ధతుల్లో యువతను ఆకర్షిస్తున్నాయని అన్నారు. ప్రజలు ఇలాంటి యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జగదీశ్ సూచించారు.

## కిషోరి వికాసం ద్వారా బాల్యవివాహాలకు చెక్



**పామిడి– సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం "కిషోరి వికాసం" కార్యక్రమం నిర్వహించి బాలికల సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ రామలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడాతూ . బాలికల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి కిషోరి వికాసం కార్యక్రమం కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో ఇంకా కనిపిస్తున్న బాల్యవివాహాల సమస్యను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చిన్న వయసులో వివాహాలు బాలికల ఆరోగ్యంపై, విద్యపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం ద్వారా వారి భవిష్యత్తును మెరుగుపరచవచ్చని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, సంతులిత ఆహారం, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. అలాగే ఆత్మరక్షణ పద్ధతులు, లైంగిక వేధింపుల నుండి రక్షణ గురించి కూడా సూచనలు ఇచ్చారు. అవసరమైనప్పుడు ఎవరిని సంప్రదించాలి, ఎలా స్పందించాలి అనే విషయాలపై ప్రాక్టికల్ సూచనలు అందించారు.అంగన్వాడీ టీచర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ, కిషోర బాలికలు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో ఆత్మవిశ్వాసంతో నిలబడేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిషోర బాలికలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అవగాహన కార్యక్రమం ద్వారా వారికి అవసరమైన మార్గదర్శకత్వం లభించిందని పాల్గొన్న వారు తెలిపారు.

## చెరువు కాలువ పూడికతీత పనులను పరిశీలించిన ఎంపీడీవో

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** మండలంలోని కస్తూరి రాజు గారి పల్లి పంచాయతీలో ఉన్న తిమ్మయ్య గుంట కాలువ పనులను మంగళవారం దాత కొత్తపల్లి యోగాంజనేయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాలువ కంప చెట్లు తొలగించారు. దీంతో ఎంపీడీవో రెడ్డయ్య పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరి ఇరిగేషన్ ఏఈ మహబూబాషాలు పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ కంపచెట్లు తొలగిస్తే వెంటనే ఉపాధి హామీ పథకం ద్వారా కాలువ పనులు ప్రారంభిస్తామని దీంతో రాబోయే ఖరీఫ్ కు చెరువు నీరు కాలవ ద్వారా పొలాలకు అందేటట్లు చెరువు నీటిని వృథా కాకుండా పొలాలకు సరాసరి వెళ్ళేటట్టు పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీవో తిరుపాలప్ప టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.





## జనగణన నమోదును పరిశీలించిన డక్కిలి తహసీల్దార్

**డక్కిలి–సూర్య వాస్తవం:** జనగణన ప్రక్రియలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని డక్కిలి తహసీల్దార్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. మండలంలోని సంగనపల్లి గ్రామానికి చెందిన జనగణన హౌస్ లిస్టింగ్ బ్లాక్ (నూదీ) నం.37ను మంగళవారం ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గృహాల వారీగా నమోదు చేసిన వివరాలను, కుటుంబ సభ్యుల సంఖ్య, వసతి పరిస్థితులు, మౌలిక సదుపాయాల వివరాలను సవివరంగా పరిశీలించారు. నమోదు ప్రక్రియలో ఎక్కడైనా తప్పులు, అసంపూర్తి సమాచారం ఉన్నట్లయితే వెంటనే సరిదిద్దాలని సూచించారు. జనగణన దేశ అభివృద్ధికి పునాది వంటిదని, అందులో సేకరించే సమాచారం ఆధారంగా ప్రభుత్వ విధానాలు రూపొందుతాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఇంటిని సమగ్రంగా కవర్ చేస్తూ నిజమైన సమాచారం నమోదు చేయడం అత్యంత కీలకమని చెప్పారు. గ్రామ ప్రజలు కూడా సహకరించి సరైన వివరాలు అందించాలని కోరారు. ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణతో జనగణన పనులు వేగవంతంగా, పారదర్శకంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

## సెన్సెస్ - 2027 సర్వే, మెప్మా అభివృద్ధి కార్యక్రమాలపై పర్యవేక్షణలు





**గుత్తి –సూర్య వాస్తవం:** గుత్తి మున్సిపాలిటీలోనే 12 వార్డు లో మంగళవారం చేస్తు న్న జనాభా గణన ప్రక్రియ కార్యక్రమాన్ని కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ జబ్బ ర్ మీయా తనిఖీ చేశారు.కలెక్ట ర్ మాట్లాడుతూ.ప్రజలు ఎటు వంటి ఆందోళన చెందకుండా తమ హక్కును వినియోగించుకోవాలన్నారు. కచ్చితమైన వివరాలను అందజేయా లని విజ్ఞప్తి చేశారు.ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి జనాభా గణన చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మి యా,మేనేజర్ రాంబాబు, గుత్తి మున్సిపల్ డి.ఈ.హేమచంద్ర గుత్తి త హసిల్దార్ పుణ్యవతి, గుత్తి రెవె న్యూ అధికారులు, వి.ఆర్.ఓ.సు రేంద్ర, మండల అభివృద్ధి అధికారి ప్రభాకర్, మండల విద్యాధికారి రవి నాయక్ తదితరులు తమ సిబ్బందితో పాల్గొన్నారు

# ‘ఆర్‌సీ 17’పై క్రేజీ అప్‌డేట్..

## -జులై నుంచి సెట్స్‌పైకి చరణ్-సుకుమార్ సినిమా!



- ‘రంగస్థలం’ తర్వాత మళ్లీ రామ్ చరణ్, సుకుమార్ కాంబినేషన్
- ఆర్‌సీ17 రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జులై నుంచి ప్రారంభం
- మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం
- బుచ్చిబాబు దర్శకత్వంలో చరణ్ నటించిన ‘పెద్ది’ జూన్ 4న విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన అభిమానులకు ఒకేసారి రెండు పెద్ద శుభవార్తలు అందించారు. ఒకవైపు ఆయన నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ‘పెద్ది’ విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టించిన ‘రంగస్థలం’ కాంబినేషన్ మళ్లీ సెట్స్ మీదకు వెళ్లేందుకు ముహూర్తం ఖరారైంది. దర్శకుడు సుకుమార్‌తో చరణ్ చేయబోతున్న కొత్త సినిమా (ఆర్‌సీ17) రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జులై నుంచి ప్రారంభం కానుంది. ఈ వార్తతో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ‘రంగస్థలం’ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దర్శకుడు సుకుమార్ స్క్రిప్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, ప్రస్తుతం తుది మెరుగులు దిద్దుతున్నారని సమాచారం. జులైలో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలలో ఒకరైన చెర్రీ స్వయంగా ధ్రువీకరించారు. ‘రంగస్థలం’కు బ్లాక్‌బస్టర్ ఆల్బమ్ అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి కూడా సంగీతం అందిస్తుండటం విశేషం.

2018లో వచ్చిన ‘రంగస్థలం’ రామ్ చరణ్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. చిట్టిబాబు పాత్రలో చరణ్ నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడమే కాకుండా జాతీయ అవార్డును కూడా గెలుచుకుంది. అందుకే ‘ఆర్‌సీ 17’ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. సుకుమార్ ఈసారి ఎలాంటి కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తారోనని అందరూ ఎదురుచూస్తున్నారు.

ఇక, సుకుమార్ సినిమా పట్టాలెక్కడానికి ముందే, రామ్ చరణ్ ‘పెద్ది’ చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. ‘ఉప్పెన’ ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా జూన్ 4న విడుదల కానుంది. 1980ల నాటి ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో చరణ్ ‘పెద్ది పెహిల్వాన్’ అనే శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన జాన్వీ కపూర్ ‘అచ్చియమ్మ’గా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. మొత్తానికి రెండు విభిన్నమైన, భారీ చిత్రాలతో రామ్ చరణ్ సినీ ప్రియులకు డబుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు.

# ప్రేక్షకులకు అబద్ధం చెప్పకూడదు

## -‘అగ్లీ స్టోరీ’పై అవికా గోర్



- ‘అగ్లీ స్టోరీ’ చిత్రంలో టాక్సిక్ సంబంధాలను గ్లామర్‌గా చూపించలేదన్న అవికా గోర్
- ఇది ఆరాధించాల్సిన ప్రేమకథ కాదని స్పష్టం చేసిన నటి
- విషపూరిత బంధాల భావోద్వేగ పర్యవసనాలపై దృష్టి పెట్టామన్న అవికా
- ప్రేక్షకులకు నిజాయితీగా కథ చెప్పడమే తమ బాధ్యత అని వెల్లడి

మే 22న థియేటర్లలోకి రానున్న ‘అగ్లీ స్టోరీ’ ‘చిన్నారి పెళ్లికూతురు’, ‘ససురాల్ సిమర్ కా’ వంటి సీరియల్స్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది, ఉయ్యాల జంపాల వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి.. అవికా గోర్. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా తెలుగు చిత్రం ‘అగ్లీ స్టోరీ’. తాజాగా ఈ చిత్రం గురించి అవికా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సినిమా విషపూరిత (టాక్సిక్) ప్రేమకథలను గ్లామర్‌గా చూపించబోదని, వాటి వాస్తవ పరిణామాలను మాత్రమే ఆవిష్కరిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా అవికా గోర్ మాట్లాడుతూ, “టాక్సిక్ బంధాలను ఆకర్షణీయంగా చూపించే ఉద్దేశం మాకు లేదు. అలాంటి సంబంధాలు ఒక వ్యక్తిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వాస్తవికంగా చూపించాలనుకున్నాం. అందుకే దానివల్ల కలిగే అసౌకర్యం, గందరగోళం, భావోద్వేగ నష్టం వంటి పర్యవసనాలపైనే దృష్టి సారించాం. పైకి అది అభిరుచిలా కనిపించినా, అది ఆరోగ్యకరం కాదనే సత్యాన్ని మా కథ చెబుతుంది” అని వివరించారు.

కథ చెప్పడంలో ప్రేక్షకులకు నిజాయతీగా ఉండటమే నటిగా తన బాధ్యత అని ఆమె అన్నారు. “ప్రేక్షకులకు అబద్ధం చెప్పకూడదు. ఈ కథ ఆ పని చేయదని నేను నమ్ముతున్నాను” అని అవికా తెలిపారు.

ప్రణవ్ స్వరూప్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ థ్రిల్లర్ మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. రియా జియా ప్రొడక్షన్స్ పతాకంపై సిహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ నిర్మించిన ఈ చిత్రంలో రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా, ప్రజ్ఞా నయన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించగా, శ్రీ సాయి కుమార్ దార సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు.



# సత్తా చాటిన సంజు శాంసన్

## - ఢిల్లీ క్యాపిటల్స్ పై చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం



**న్యూఢిల్లీ:** అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు మరోసారి తడబడ్డారు. టాపార్డర్, మిడిలార్డర్ బ్యాటర్ల వైఫల్యంతో తొలుత ఢిల్లీ జట్టు 155 పరుగులకే పరిమితం కాగా.. అనంతరం చెన్నై 17.3ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి సునా యాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ గైక్వాడ్(6), ఉర్విల్ పటేల్(17) నిరాశ పరిచినా.. మరో ఓపెనర్ సంజు శాంసన్ (87నాటౌట్), కార్తీక్ త్యాగీ (41నాటౌట్) మరో వికెట్ పడకుండా మ్యాచ్ ను ముగించారు. టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు నిశాంక(19), కేఎల్ రాహుల్(12) స్వల్ప స్కోర్ల కే పెవీలియన్ కు చేరారు. ముకుల్ ఓవర్లో నిశాంక, హెుసేన్ బౌలింగ్‌లో రాహుల్ పెద్ద షాట్ ఆడేక్రమంలో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగారు. వెంట వెంటనే రెండు వికెట్లు కోల్పోయిన ఢిల్లీ పవర్ ప్లే 6 ఓవర్లు ముగిసేసరికి 37 పరుగులకే పరిమితమైంది. ఆ తర్వాత కరుణ్ నాయర్(13), నితీశ్ రానా(15) ఆచితూచి ఆడినా.. నూర్ అహ్మద్ ఈ ఇద్దరిని ఔట్ చేసి ఢిల్లీని మరింత కష్టాల్లో నెట్టాడు. ఆదుకుంటాడనుకున్న కెప్టెన్ అక్షర్ పటేల్(2)ను గుర్జన్ ప్రీత్ డగౌట్ చేర్చగా ఢిల్లీ 69కే ఐదు వికెట్లు కోల్పోయింది. ఆ దశలో ట్రిస్టన్ స్టబ్స్(38), ఇంప్యాక్ట్ సమీర్ రిజ్వీ(40 నాటౌట్) ఆదుకొని జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ కు చేర్చారు. చివర్లో అన్షుల్ బౌలింగ్‌లో అశుతోష్ శర్మ(14) రెండు సిక్సర్లు, చివరి బంతిని రిజ్వీ స్టాండ్స్‌లోకి పంపడంతో స్కోర్ 150 దాటింది. దీంతో నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి ఢిల్లీ జట్టు 7 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. చెన్నై బౌలర్లు నూర్ అహ్మద్ కు రెండు, ఆకెల్ హెుసైన్, ముఖేష్ చౌదరి, గుర్జన్ ప్రీత్, ఓవర్టన్ కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సంజు శాంసన్ కు దక్కింది.

**స్కోర్ బోర్డు...**

సత్తా చాటిన సంజు శాంసన్

ఢిల్లీ క్యాపిటల్స్ : నిస్సంక (సి)బ్రెవీస్ (బి)ముఖేష్ చౌదరి 19, కెఎల్ రాహుల్ (సి)గైక్వాడ్ (బి)ఆకెల్ హెుసైన్ 12, నితీశ్ రాణా (సి)కార్తీక్ శర్మ (బి)నూర్ అహ్మద్ 15, కరణ్ నాయర్ (సి)గుర్జన్ ప్రీత్ (బి)నూర్ అహ్మద్ 13, అక్షర్ పటేల్ (సి)ఆకెల్ హెుసైన్ (బి)గుర్జన్ ప్రీత్ సింగ్ 2, స్టబ్స్ (నాటౌట్) 40, అశుతోష్ శర్మ (రనౌట్) గైక్వాడ్ 14, స్టార్క్ (నాటౌట్) 0, అదనం 2. (20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి) 155 పరుగులు.

వికెట్ల పతనం: 1/29, 2/36, 3/52, 4/61, 5/69, 6/134, 7/149

బౌలింగ్: ఆకెల్ హెుసైన్ 4-0-19-1, ముఖేష్ చౌదరి 4-0-31-1, కంబోజ్ 4-0-49-0, నూర్ అహ్మద్ 3-0-22-2, గుర్జన్ ప్రీత్ సింగ్ 4-0-29-1, ఓవర్టన్ 1-0-5-1.

**చెన్నై సూపర్ కింగ్స్ :**

సంజు శాంసన్ (నాటౌట్) 87, గైక్వాడ్ (సి)సమీర్ రిజ్వీ (బి)ఎంగిడి 6, ఉర్విల్ పటేల్ (స్టంప్)కేఎల్ రాహుల్ 17, కార్తీక్ త్యాగీ (నాటౌట్) 41, అదనం 8. (17.3ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి) 159 పరుగులు.

**వికెట్ల పతనం:**

1/24, 2/45 బౌలింగ్: స్టార్క్ 4-0-30-0, అక్షర్ పటేల్ 4-0-25-1, ఎంగిడి 4-0-30-1, కుల్దీప్ యాదవ్ 3-0-34-0, నటరాజన్ 2.3-0-39-0.

# క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

## - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### ఘనంగా ప్రారంభమైన 5వ ఎపి కప్ రాష్ట్ర తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు

**విజయనగరంటౌన్-సూర్య వాస్తవం :** క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఇ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయనగరంలోని రాజీవ్ క్రీడా మైదానంలో ఐదో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. రాష్ట్రం నుంచి, జిల్లా నుంచి కూడా ఎంతోమంది ఉత్తమ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి గొప్ప పేరుప్రతిష్టలు సంపాదించారని చెప్పారు. భారత క్రికెట్ జట్టు క్రీడాకారిణి శ్రీ చరణ్, ఒలింపిక్ క్రీడాకారిణి జ్యోతి ఎర్రాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లు చొప్పున నగదు బహుమతిని, ప్రభుత్వ ఉద్యోగాన్ని, 500 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి వారి ప్రతిభను గౌరవించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3 శాతం కోటా ఇస్తున్నామని, ఇటీవల డిఎస్సీలో ఏకంగా 420 మందికి ఈ కోటాలో ఉద్యోగాలు లభించాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వరరావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పురుషోత్తం, తైక్వాండో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, గౌరవాధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా అంతర్జాతీయ క్రీడాకారుడు, తెలంగాణా రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి కె.శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ అచ్చెన్నాయుడు, జిల్లా స్కూలు గేమ్స్ సెక్రటరీ కె.గోపాల్‌లతో పాటు పలువురు కోచ్‌లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి టాపర్స్‌కు ప్రతిభా సమ్మాన్ పురస్కార్ అందజేత

**- సన్మానించిన సిమ్స్ హాస్పిటల్ ఎండి నిసార్ యాసిన్**



**కదిరి - సూర్య వాస్తవం :** 2025- 26 సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో ల అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ నందు గల సిమ్స్ హాస్పిటల్ ఆవరణలో కదిరి మండల విద్యాశాఖ అధికారి చెన్నకృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రతిభా సమ్మాన్ పురస్కార్ కార్యక్రమంలో సిమ్స్ హాస్పిటల్ ఎండి నిసార్ యాసీన్ ముఖ్య అతిథిగా, నల్ల చెరువు మండల విద్యాశాఖ అధికారులు తిరుపాల్ నాయక్, ఓబుల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంక టాచలం, నాగరాజు, శైలజ, ఆదినారాయణ రెడ్డి, దామోదర్ రెడ్డి, మాధవాచారి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈరోజు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించడం అభినందించదగ్గ విషయమని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కంటే ఏమాత్రం తక్కువ కాదు, అసలు పోలిక కూడా చేసుకోకూడదని, విద్యార్థుల చదువుకు బీదరికం అడ్డు కాదని వారిలో ప్రతిభ ఉంటే తన లాంటి దాతలు వారిని చదివించడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను ప్రవేశపెడుతున్నదని వాటి ద్వారా విద్యార్థులు పై స్థాయికి వెళ్లడానికి కృషి చేయాలని, వారు భవిష్యత్తులో ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవాలి అని నిసార్ యాసిన్ పేర్కొన్నారు. వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను అభినందించే కార్యక్రమం కదిరి ప్రాంతంలో



మొట్టమొదటిసారిగా చేయడం చాలా హర్షించదగ్గ విషయమని నిసార్ యాసీన్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను అందివ్వడమే కాక ఈరోజు వారి ప్రతిభను గుర్తించి ప్రతిభ సమ్మాన్ పురస్కార్ అనే కార్యక్రమం ద్వారా కదిరి నియోజకవర్గంలోని మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన 24 మంది విద్యార్థులను జ్ఞాపిక, ప్రశంసా పత్రం, కాలేజ్ బ్యాగ్ మరియు మాలతో సన్మానించడం చాలా గొప్ప విషయమని, అదేవిధంగా కదిరి ప్రాంతంలోని ప్రధాన కూడళ్లలో వారి యొక్క ముఖచిత్రాలతో పెద్దపెద్ద బ్యానర్ వేయించడం వారిని కచ్చితంగా ప్రోత్సహించే విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసీం యాసిన్, ఉపాధ్యాయులు, యూటీఎఫ్ నాయకులు ఆజం బాషా, మధుసూదన్, ఖాజా మోహియోద్దీన్, నజీర్, ఖాజాపీర్, భార్గవ , వెంగమ నాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు మరియు సిమ్స్. హాస్పిటల్స్ సిబ్బంది షాదాబ్, తదితరులు పాల్గొన్నారు

# గాలి వాన బీభత్సం

**- నేలకొరిగిన విద్యుత్తు స్తంభాలు,రాలిపోయిన మామిడికాయలు**

**- ఆందోళనలో రైతన్నలు**





**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతుకు ఎటువైపు చూసినా పంట నష్టాలు ఎదురవుతున్నాయి గానీ దిగుబడులు రావడం లేదు. అసలు ఈ ఏడాది మామిడి పంట దిగుబడి అరకొరాగా వచ్చింది దానికి తోడు ప్రకృతి వైపరీత్యాలు నిన్న రాత్రి కురిసిన వర్షానికి గాలి వానకు విద్యుత్తు స్తంభాలు మామిడికాయలు పెద్ద పెద్ద చెట్లు నేలకొరిగాయి. దీంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో సుమారు 2000 పైగా మామిడి తోటలు సాగు చేశారు. అయితే ఏడాది సక్రమంగా పూత పిందే రాకపోవడంతో వచ్చిన అరకోరను లక్షలు ఖర్చు పెట్టి నిలబెట్టుకున్నారు. అయితే తీరా మామిడికాయలు కోసి అమ్మే సమయంలో భగవంతుడు అన్యాయం చేశాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మద్దిరేవుల చౌటపల్లి అనంతపురం కోనంపేట బి ఎర్రగుడి దప్పేపల్లి పందిళ్ళపల్లి కురునూతల గ్రామాలలో సోమవారం రాత్రి వీచిన గాలులకు కురిసిన వర్షానికి మామిడికాయలు రాలి నేలపాలయ్యాయి. అంతేకాకుండా మద్దిరేవుల గ్రామంలో 11 కెవికె విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దీంతో గ్రామాలలో విద్యుత్తు లేక గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. అంతే కాకుండా అశోక్ రెడ్డి అనే రైతు దాదాపు 20 టన్నులు పైగా కాయలు రాలిపోయాయి. చౌటుపల్లి వేమయ్య అప్పలరాజు పల్లి లక్ష్మీరాజు రైతులవి సుమారు ఒక్కొక్కరివి ఒకొక్క టన్ను కాయలు నేలరాలయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా 20 ఏళ్ల నుంచి పెంచుకున్న పెద్ద మామిడి చెట్లు కూడా గాలివానకు కూకటి వేర్లతో బయటపడ్డాయి. చిన్న చిన్న చెట్లు మామిడి చెట్లు వేప చెట్లు విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. దీంతో రైతులు ఏమి దిక్కు తోచని స్థితిలో ఉన్నారు అకాల నష్టాలకు నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం



**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళవారం, శుక్రవారం, ఆదివారం రోజున శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను మఠాధిపతి శ్రీ వీర దర్మజ వెంకటాద్రి స్వామి ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. మంగళవారం భక్తుల మధ్య అమ్మవారి రథోత్సమును నిర్వహించారు. అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో విలేకర్ల సంఘం ఉపాధ్యక్షుడు అంబిశెట్టి వెంకటసుబ్బయ్య, పసుపులేటి సుధాకర్, వెంకట సుబ్బయ్య,పూజారులు ఉమా మహేశ్వర రావు, మిథున్,సిబ్బంది నాగలింగాచారి, అదాని శ్రీనివాసులు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

# దళిత కాలనీలో అంగన్వాడీ లేమి...

**- చిన్నారులపై ప్రభావం**
**- చిన్నారులు, గర్భిణీల ఇబ్బందులపై అధికారులు దృష్టి సారించాలి**
**- మౌలిక వసతుల కొరతతో విద్యా కార్యక్రమాలపై ప్రభావం**



**పెళ్లకూరు - సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని దళిత కాలనీలో అంగన్వాడీ భవనం లేకపోవడంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించాలని పెళ్లకూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కన్నలి వాసు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాసిల్దార్ సిహెచ్ హరికృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కన్నలి వాసు మాట్లాడుతూ కాలనీలో సుమారు 30 మంది చిన్నారులు అంగన్వాడీ సేవలు పొందుతున్నప్పటికీ వారికి ప్రత్యేక భవనం లేక ప్రస్తుతం సమీప ప్రాథమిక పాఠశాల భవనంలోని ఒకే గదిలో కార్యకలాపాలు నిర్వహించాల్సి వస్తోందన్నారు. ఈ పరిస్థితి చిన్నారులకు ఇరుకుగా మారి, వారి ఆరోగ్యం మరియు విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల స్కూల్ విలీనం జరగడంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య పెరిగినప్పటికీ అందుకు సరిపడా మౌలిక వసతులు లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చిందన్నారు. తరగతి గదుల కొరతతో పాటు అవసరమైన సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం లేకపోవడం వల్ల చిన్నారులు, గర్భిణీలు పాఠశాలకు వెళ్లాల్సి రావడం, ముఖ్యంగా ఎండలు, వర్షాకాలంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని స్థానికులు పేర్కొన్నారు. చిన్నారుల భద్రత, ఆరోగ్యం దృష్ట్యా ప్రత్యేక అంగన్వాడీ భవనం అత్యవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వెంటనే అంగన్వాడీ భవనాన్ని మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని, అలాగే పాఠశాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని తాసిల్దార్ కు కన్నలి వాసు విజ్ఞప్తి చేశారు.

## శరణ్య హాస్పిటల్‌లో అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు

**పులివెందుల- సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని శరణ్య హాస్పిటల్‌లో మంగళవారం ఆసుపత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన మరియు ముందస్తు జాగ్రత్తలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సయ్యద్ ఖాజా మోహినిద్దీన్,డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.వీరితో పాటు పులివెందుల ఇన్‌ఛార్జ్ ఫైర్ ఆఫీసర్ రవీంద్రారెడ్డి మరియు అగ్నిమాపక సిబ్బంది హాజరై అగ్నిప్రమాదాల నివారణపై కీలక సూచనలు చేశారు.అగ్నిమాపక అధికారులు సిబ్బందికి పలు కీలక అంశాలను వివరించారు. ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ లిఫ్టును ఉపయోగించకూడదని,కేవలం మెట్ల మార్గాన్ని మాత్రమే వాడాలని స్పష్టం చేశారు.అత్యవసర సమయంలో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ ను ఎలా ఆపరేట్ చేయాలో సిబ్బందికి ప్రత్యక్షంగా వివరించారు.ఆసుపత్రి సిబ్బంది చేత అగ్నిమాపక పరికరాలను వాడిస్తూ డెమో మరియు మాక్ డ్రిల్ నిర్వహించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఫైర్ హోస్ లను ఎలా అనుసంధానించాలి, మంటలను ఎలా అదుపు చేయాలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో రోగుల భద్రత అత్యంత ముఖ్యమని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాల వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ,ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మత్స్యకారులకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలి

**- గుత్తి మున్సిపాలిటీని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**
**- కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ**



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మత్స్యకారులకు ఉపాధి అవకాశాలను మరింత మె రుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం గుత్తి పట్టణ శివారు లోని చెరువు వద్ద మత్స్య స హకార సంఘ సభ్యులతో స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ మత్స్యకారుల అ భివృద్ధికి,వారి ఆదాయం పెం చడానికి మరియు కొత్త పద్ధ తుల ద్వారా చేపల పెంపకాన్ని ఎలా మెరుగుపరచాలనే అంశాలపై దృష్టి పెట్టాలన్నా రు.మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని,వారికి అవసరమైన ఉపాధి అవకాశాలను మెరు గు పరచాలన్నారు.మత్స్యకా రులు తమకు మెరుగైన ఫిష్ మార్కెట్ సౌకర్యం కావాలని కోరారు.అలాగే రిజర్వా యర్ల లో చేపల పెంపకానికి ఉన్న అ వకాశాలను పరిశీలించమని కోరగా,ఆ దిశగా తగిన చర్య లు తీసుకుంటామన్నారు.మ త్స్యకారుల అవసరాలను బ ట్టి వారికి తగిన సహకారం అందిస్తే వారి జీవనాధారం మె రుగుపడుతుందని సూచించా రు.గుత్తి మత్స్య సహకార సం ఘం సాధించిన ప్రగతికి సం బంధించి ఉచితంగా 36,100 చేప పిల్లలను చెరువుల్లో వద లడం జరిగింది.ఈ సమావే శంలో జిల్లా మత్స్య శాఖ డిడి చంద్రశేఖర్ రెడ్డి,తహసిల్దార్ పుణ్యవతి,మత్స్యకారులు పాల్గొన్నారు.

**గుత్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ**

గుత్తి పట్టణంలోని కమ్యూని టీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలె క్టర్ తనిఖీ చేశారు.ఈ సంద ర్భంగా హోమియో వైద్యశాల నిర్మాణాన్ని పరిశీలించి వేగం గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆస్ప త్రిలో తగిన మౌలిక సదుపా యాలు కల్పన, మరమ్మత్తు లను చేపట్టాలని,మెరుగైన వైద్య సేవలు అందించాల న్నారు.ఆస్పత్రిలో లైట్లు,కి టికీలు,ఇతర మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలన్నారు.ఈ కార్య క్రమంలో ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా.ఎల్లప్ప,డాక్టర్లు పవన్ కుమార్, చైతన్య,రా జేష్,వెంకటరమణ, రమ్యశ్రీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నా రు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )